## :: " సుందరకాండ పఠనం " - శ్రీ పురందరదాస కీర్తన :: 09.07.2021 ::

**01.** పల్లవి : జయ జయ జయ జనకీ కాంత జయ సాధు జన వినుత ।
జయతు మహిమానంత జయ భాగ్యవంత ॥ ॥ జయ జయ ॥

**02.** అనుపల్లవి : దశరథాత్మజ వీర దశకంఠ సంహార । పసుపతీశ్వర మిత్ర పావన చరిత్ర ।
కుసుమబాణ స్వరూప కుశలకీర్తి కలాప । అసమసాహసశిక్ష అంబుజదళాక్ష ॥
॥ జయ జయ ॥

**03.** చరణం : సామగాన విలోల సాధుజన పరిపాల । కామితార్థ విధాత కీర్తి సంజాత ।
సోమసూర్య ప్రకాశ సకల లోకాధీశ । శ్రీ మహారఘువీర సింధు గంభీర ॥
॥ జయ జయ ॥

**04.** చరణం : సకల శాస్త్ర విచార శరణు జన మందార । వికసితాంబుజ వదన విశ్వమయ సదన ।
సుకృత మోక్షాధీశ సాకేత పురవాస । భక్త వత్సల రామ పురందర విఠలా ॥
॥ జయ జయ ॥

\- - -